# నీచపు చూపులు - చేతలు

రచన : శ్రీపాద

ఈపాటికి పచ్చగడ్డిమీద మంచు ముత్యాలు మెరుస్తూంటాయి. వీధి అరుగుమీద కుట్టు బొంతతో దరిద్ర శరీరము చిటపటలాడు తూంది. కొండ వెనకాల సముద్రపుహోరు కొండలోనే కుమిలిపోతూంటుంది. నాగలి కన్ను తెరిస్తే ఎద్దులు విసుగ్గుంటున్నాయేమో, మోకాలి నీటిలో కొడవళ్లు వరికంకుల్ని తినడం ప్రారంభించుంటాయి.

తెల్లవార్లు నలిగిపోయిన పక్కచుట్టుకుంటూ వుంటుంది. ఈపాటికి వళ్లు బద్ధకాన్ని చన్నీటి స్నానం కడిగేసుంటుంది తప్పకుండాను. ఒలక పోసిన నీటిలో నగ్నబాహువులు, యౌవనపు యెత్తు, పొడుగాటి తెల్లకాళ్లు గోడమీద పడ నీకుండ సిల్కు పంజాబీ వస్త్రాల్లో దాంకు నుంటాయి. బాగా తెల్లారినప్పుడు సూర్యుడు ఎంతదూరం తీరికవుంటాడో. కడుపు చేతులో పెట్టుకెళ్ళిన అర్ధినన్సు కార్కు నడిచిపోయిన కాలిజాడలు కనబడకుండ అప్పుడే చెరిగిపోతు న్నాయి. 10 మైళ్ల ప్రయాణంలో అలిసిపోయిన ఆ కృషికుని కాలిమడతల బాధ దాహపు చుక్కల్లో కరిగిపోతుందేమో. పిల్లులు కళ్లుమూసు కుంటూవుంటాయి. మేష్టరుకోసం పిల్లలు ఎదురు చూస్తూంటారు.

బాగానే తెల్లారింది.

ఎవరో ఇంత అందంగావుది! ఈ అమ్మాయి ఇంత ఖంగారుగా ఇటు అటు తిరుగుతూంది. నాకోసమేమో అనుకుని ఒక్కసారి ఉలిక్కి పడ్డాను. తెలుసున్న మనిషికోసం తెలియని దారులు వెతుకుతూంటుంది, తెలియని మనిషి కోసం తెలుసున్న దారులు వెతుకుతూంటోందో! తప్పిపోయినా చేతులో పడితే ఇప్పుడే కాళ్ళు ఆకలిని మేసేయి. నేను, మాళి మానవులం. యౌవనపు ఆతుకునో మాకై రోజులు మసల కుండ నిల్చిపోయేయి. ఎక్కడకో ఆ అమ్మాయి ఇంత తొందరగా నడుస్తూంది. వెనకాల సైకిళ్ల మీద నెమ్మదిగా దొర్లుతున్నాం. తిరిగి తిరిగి మళ్ళీ మా ఇంటిప్రక్కకి వచ్చేం. ఆమె ఎక్క డికి వెడుతుందో. ఎక్కడికి వెళినా నాకేం. నా కనవసరం.

అర్థంలేని తిరుగుడులో ఆమె అలసిపోతూం దన్న జాలి నల్లటి నా జుత్తుకి కలగలేదు. ఆమెను చూస్తే బాధ — ఒగురుస్తూన్న ఆమె రుమాలు మడతలు నా పెద్ద ప్రేవుల్ని కోసేస్తు న్నాయి.

సిల్కు పంజాబీగౌను మెత్తదనంలో ఆమె ఆ తెల్లశలీరం, యౌవనపు గగుర్పాటు, అనంత మయిన ఆకలి, తీరని నా బాధ, అన్నీ దాచు కుంటుంది. గుండెఇమీదనున్న సిల్కురుమాలు నా కన్నీ వినబడేటట్టు భయపడుతూ చెబు తూంది.

'ఎవరిదో ఇంటికోసం వెతుకుతున్నట్టు, తోస్తుంది. నేనేమైనా సహాయం చెయ్యగలనా అన్నాడు మాళి. ఇంగ్లీషుభాష మధ్య ప్రవాహం; ఆమె పంజాబీ కత్తి. మాళి నేను తెనుగునాటి పదును మరి ఎలాగ? 'క్షమించాలి. మీకు శ్రమ కలిగించడం నాకంత ఇష్టంలేదు.' అంది. నా కామె నడవడమే ఇష్టంలేదు. కాళ్ళరాపిడిలో ఆమె వళ్ళు ఎంత నలిగిపోతుందో, నాకు ప్ర పంచం అంటే అసూయ కలిగించింది. ఆమెను భూమిమీద ఏ రేణువు తాకడం ఇష్టంలేదు. మెరుస్తూ జారుతూన్న ఆమె సిల్కువస్త్రపు రాపిడిలో మ్రగ్గిపోతూన్న యౌవన గాఢత, యౌవన సర్వస్వం నా రెండుచేతుల మధ్య. దాచేద్దా మనిపించింది. వెయ్యికళ్ళ నెమిలిపిం ఛానైన ఆమెను అవరిద్దామనుకున్నాను. ఈ గుండ్రటి భుజాల్తో, సిల్కు గౌనును చీలుస్తూ

న్న యౌవ్వనంలో, తెలుపు గ్రక్కే మెత్తని వస్త్రాల్లో ... ఎవరీమె !

తెచ్చి పెట్టుకున్న ధైర్యంతో, అపుకోలేని ఆతురతతో వెనక్కాలే వెళ్ళేను. చాలాసేపు గడియారపు ముల్లు తిరిగేయి. ఎన్నిసార్లు కాగలించుకున్నాయో సైకిలు చక్రం ఎన్నోసార్లు ఆగింది. ఆమె తెల్లపాదాలకింద ఎన్ని చీమలు చచ్చిపోయాయో. 5 అడుగుల నీడ పాదంలో దాంకుంది. అయాసపడుతూ, మా వెర్రి ఆమె చూసింది. మధ్య మధ్య వెనక్కి వెనక్కి తిరిగి చూసేది. ఎదురు తారసిల్లినప్పుడు ఆ రెంటే కన్నుల ఒకటే చూపు ... అబ్బ! నేను తట్టుకో లేకపోయేవాణ్ణి. నన్ను తీవ్రంగా చూస్తే మాలిని చూసి నవ్వుతోందనిపించింది. నెత్తిమీద సూటిగా పొడుస్తూన్న కత్తులు; తారుగోడ్డుమీద ఎండమావుల్లో నీళ్లు తాగాలన్న దాహం వేసింది. కొన్ని ఆశలు చెమ్మగిల్లేయి. ఇంకా పట్టు విడవకుండ, అలసట కనబడనికుండ ఎవరీమె?

మాలి ఉత్సాహం చావలేదు. స్థిమితం లేకుండా చక్రాలు తిరిగేయి. కొన్ని నిముసాలు ఆమె వెనకాల పొడుగ్గా ప్రాకేయి. నా సైకిలు చక్రం తిరగలేక, మాలి ఆవేశంతో తిప్పుతూ ఆ వెంటనే తిరిగేము. ఏదో ఎత్తయిన భవనం—మా ఇళ్లనుకున్నట్టు ఇంత పెద్దయింటికి పంచలేదే. వానవస్తే దారమ్మటపోయే దరిద్రులు ఎక్కడనుంచుంటారు—లోపలికి వెళ్ళిపోయింది. చిరునవ్వు వెనక్కి తొంగి తొంగి చూసింది. వేపచెట్టుమీద ఆకులు వంగి వంగి లేచేయి. ఇందాకటి నిప్పు రాజుకుంది. ఇప్పటికే ఆయాసంతో తలరక్తం చిమ్ముతుంది.

నన్ను కోప్పడిన ఆమె చిరునవ్వులో ఎంతో బాధపడ్డాడు మాలి—ఆవేశం నిండిన అతని గగుర్పాటు. కత్తిని కోరికేద్దామన్న అతని కలత నాకు తెలుసును. మాలి నాలాగే మనుష్యుడు. నాకంటె మానవుడేమో కూడాను. ఆమె చిరునవ్వులో సుడిగాలిలా లేచేను మాలి భావాలు నా కర్థంకాకపోలేదు. అంతకంటె నాభావాలు చాలా నిజంగా అవుపించేయి.

చాలాసేపు ఈగలా కొట్టుకొని ఇంటికి పోయేను.

ఒగురుస్తూన్న ఆ నీల మోటారు సైకిలుమీద అవురుస్తూన్న గుండె కతుకుల్లో ఆ పంచలేని ఇంటికోసం, ఇంటిలోవున్న పంజాబీ సిల్కు మడతలకోసం, డ్రెస్సు మధ్య దాక్కున్న తెల్ల అందంకోసం, నల్లఛాయలకోసం తిరుగుతూంటాడు మాలి ఈపాటికి వెల్ వెట్ ముఖమల్ పాంటు సిల్కు పైజామా రాపిడికి రంగులు మార్చుకుంటో వుంటుంది. ఈపాటికి హృదయాభిలాష మాట మరిచిపోయుంటుంది. ఈపాటికి భయంగా ధైర్యంతో తెలుపు గ్రక్కుతూన్న యౌవనపు మెట్లల్ని—ఆ అయాసపు కుదువుని,-హత్తుకొని, నొక్కి, ఏమీ చెయ్యలేని అదురుతో ... రెండు హృదయాల ఒకటేబాధ, రాజు రాజుకుంటూన్న ఆకొలిమి వేడిలో ఆవేశం ఆవిరైపోతూంటుంది. ఈపాటికి ఒకళ్ళనొకళ్లు ఓర్చుకోలేరు.

ఈపాటికి కొడవళ్లని బిగించిన పిడికళ్ళు వదులుతూంటాయి. ఈపాటికి కరివేపాకు చెట్టుమీద పిచికలు మౌనం ముద్రించుంటాయి. ఈపాటికి చెమట బిందుల్ని చూరుచినుకులు కడుగుతుంటాయి. దినమంత కష్టపడిన labourer వళ్లు నెప్పులకి చుట్టుకున్న పక్క తెరుచుకుంటుంది. ఈపాటిని పిల్లికళ్లు తెరవబడివుంటాయి. ప్రపంచం నల్లవారుతుంటుంది...


## ఆనందవాణి

★

రచయితలు చాలామంది తాము పంపించె రచనలు ప్రకటింపబడతాయో లేదో తెలియక చాలా తహతహపడుతూ వుంటారు.

మీ రచనలతోబాటు పోస్టుబిళ్ళలు కూడా పంపిస్తే సాధ్యమైనంతత్వరలో ప్రకటించేదీ లేనిదీ తెలియబరుస్తూ, ప్రకటించడానికి వీలులేనియెడల సదరు రచనలు త్రిప్పి పంపబడును.

ఆనందవాణికి ఏజంట్లు, చందాదార్లు మొదలయినవారు పంపించే మనియార్డర్లు వ్యక్తులపేర గాకుండా "మేనేజరు, ఆనందవాణి, నెం. 12, తంబుచెట్టి వీధి, మద్రాసు" అని వ్రాసి పంపవలెను.